# అంతా విషాదాంతం కాదు

మునిపల్లె రాజు

హావల్దార్ల మెస్సులో ఓ అరడజను చపాతీలూ, యింత తర్కారీతిని బయటకు అడుగుపెట్టాడో లేదో-రొప్పుతూ రోజుతూ ఎదురుగా మణి నిలబడివున్నాడు-వరండాలో.

"నీకోసమే బ్రదర్! పొద్దున్నుంచీ వెతుకుతున్నాను. బ్యారక్సన్నీ గాలించి వస్తున్నా. అడ్జుటాంటు చెప్పాడు-మనిద్దరికీ వచ్చేవారం డీమాబ్! ఇ గ్రూపులో వున్నాం."

"డీమాబ్?"

"అవును బ్రదర్. ఇ గ్రూప్. ఏమిటట్లా చూస్తావ్. యుద్ధం అయిపోయింది. మనకిక యీ ఖాకీ యూనిఫారం పోతుందన్న మాట. తెల్సిందా?"

విశ్వనాథం కళ్ళు పెద్దవి చేసి మణి ముఖంలో ముఖం పెట్టి, నాలుగు క్షణాలు దిగాలుపడి చూశాడు. మిలిటరీనుంచి తన్ను డిస్చార్జిచేస్తున్నారు. మణి అబద్ధం చెప్పటం లేదు. నేరుగా అడ్జుటాంటుగది ముందుకు పోయి నోటీసుబోర్డు చూశాడు. 'ఇ' గ్రూపులో తన పేరున్నది.

నాలుగురోజుల్లోనే బోనస్సులు, గ్రాట్యూయిటీలు, పాతజీతం పద్దులు అన్నీ సెటిల్ అయిపోయినై. మరుసటివారం అదే రోజున-జేబులో పదిహేనువందల రూపాయలు, చేతిలో మిలిటరీ రైల్వేవారంటు, చంకలో చిన్న సూట్ కేసు-యీ సరంజామాతో గ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెస్‌లో కూర్చొని వున్నాడు-విశ్వనాథం. తానెక్కడికి పోతున్నట్టు? తానెవరికి కావాలని? ఎక్కడ దిగాలి? ఏగమ్యం? ఎందుకు? ఇన్నాళ్ళూ? రైలుపెట్టెలో కూచొన్నాక గాని అతనికి జీవితాన్ని సింహావలోకనం చేసుకొనే అవకాశం లభించలేదు.

తననుకని తల్లి గతించింది. నాల్గవఫారం హైస్కూల్లో చదువుతూండగా తండ్రి గతించాడు. దయతలచి మేనత్త మొగుడు వారాలు యిప్పించాడు. వాళ్ళింట్లోనే వుండి చదువుకొనేవాడు. పరాయివాడైనా వెంకటప్పయ్యగారే తనను కొంచెం ఆదరించేవాడు. తన మేనత్త ఎప్పుడూ ఏదో పాతసంగతులు కడుపులో దాచుకొని సాధిస్తూవుండేది. ఆమెకూతురు సరోజిని-బిక్కు బిక్కుమంటూ తను చదువుకుంటూంటే లాంతరు క్రీనీడలో వచ్చి కూర్చునేది. అట్లా స్కూలుఫైనల్ గట్టెక్కించాడు. చందాలిస్తూ, వారాలతిండి ఆసరాగా చూసుకొని కాలేజీలోగూడా చేరాడు. ఎద్దులాంటి పిల్లాడికి వారాలేమిటని కొందరన్నారు. ఈ చీట్లపేక సంఘంతా యిట్లాగే చందాలిస్తుతో తయారవుతున్నారే యీ మధ్య-అని మరికొందరన్నారు. తనకు అవమానం ఏమిటిగాని-మణివచ్చి మిల్టరీలో చేర్దామా అని తన ముఖంవంక ఆశగా చూశాడు. గత ఎనిమిదేళ్ళ జీవితానికి అదీనాంది. దేశాలు తిరిగాడు. పదిమందితో ధైర్యంగా మాట్లాడటం నేర్చాడు. ప్రపంచజ్ఞానం సంపాదించాడు. కాని ఆరోజున ఎక్స్‌ప్రెసునుంచి దిగితే తన గమ్యం ఏమిటో తెలియదు. ఎవరు? ఎందుకు? ఏమిటి? అన్నట్టుగావుంది యీ జీవితం.

మణి బెజవాడలో దిగిపోతూ—మీ మేనత్తగారింటికేపో, నాకు చూడగా అక్కడే నీకు వివాహం అయ్యే సూచనలు గూడా కనబడుతున్నై—అన్నాడు. విశ్వనాథానికి సరోజిని—చిన్నతనంలో గౌను వేసుకొని, లాంతరు క్రీనీడలో కదలక మెదలక కూచునే సరోజిని గాదు—కొత్త సరోజిని, కన్నెముగ్ధ, అందమైన పరికిణీ, ఓణీ, కాళ్ళకు చిరుగజ్జెల పట్టీలు, పెదవులమీద చిరునవ్వుతో రైలుపెట్టె కుదుపు నిద్రమగతలో కన్పించింది.

రైలుదిగి—జట్కా సాయిబుతో—నేరుగా వెంకటప్పయ్యగారింటికి సాయిబూ అన్నాడు.

"అగ్గర్ ఆరం పైంబోల్ పంతుల్ వెంకటప్పాగారండి"

"అఁ అఁ"

"జీ - చలో"

* * *

విశ్వనాథం ఆగమనాన్ని ఆయింట్లో ఎవ్వరూ ప్రతీక్షించలేదు. అతని రాకకు ఎవ్వరూ విస్తుపోయినట్లుగా గూడా లేదు. చివరకు తన మిలిటరీ జీవితంలో విశేషాలను గురించి, యిరుగు పొరుగు వాళ్లు తప్పితే అత్తయ్య ఒక్క ప్రశ్న గూడా వెయ్యలేదు. తను వచ్చిన నాలుగుదినాలకు గామాలు మామయ్య వెంకటప్పయ్యగారన్నాడు. ఎవ్వరూ పనికిరాదన్న పెట్రోమాక్సు లైటును తను ఖచ్చితంగా మరామత్తుచేసి యిచ్చినపుడు:

"ఓరివిస్సూ—ఎంత అసాధ్యుడివైనావురా."

విశ్వం చిరునవ్వు నవ్వి వూరుకొన్నాడు. పొద్దు పోవటానికని—యింట్లో పాతకుర్చీలను తను మిలిటరీలో సంపాదించిన వడ్రంగం నేర్పుతో రిపేరుచేశాడు. దొడ్లో కూరపాదులకి శాస్త్రీయంగా నీటి వసతి ఏర్పాటుచేశాడు. వంటింటి గడపమీదకూర్చొని అత్తయ్యతో కల్పించుకొని కబుర్లు చెప్పబోయాడు. కాని ఆమె అత్యంత ముభావంగా మాట్లాడింది. తనకు మణిచెప్పిన అమాయకపు జోస్యంలో నమ్మకం మాత్రం చావలేదు. రైలుకుదుపు మగతలో తనకు సాక్షాత్కరించిన ప్రబంధకన్య సరోజిని సమక్షంలో వున్నా, ఆమె చిరునవ్వుకు నోచుకోలేదు. తనను 'బావా' అని పిలిస్తే ఏమని బదులివ్వాలో తెలియక గ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెస్‌లో ఢిల్లీనుంచి బెజవాడదాకా బుర్రబద్దలు చేసుకొన్నాడు గాని, ఆ ఆలోచనలకు అవసరమూ, అర్థమూ రెండూ లేవని అత్తయ్యగారింట్లో దిగిన వారంరోజుల్లోనే తెలుసుకొన్నాడు.

విశ్వాన్ని మిలిటరీలో మృత్యువు వెన్నాడలేదు. అలవాటుపడిన కసాయివాడివలె దాని సంగతే మరచిపోయాడు. అస్సాం అడవుల్లో అందరికీ మలేరియా వచ్చినా తను సంపూర్ణ ఆరోగ్యంతో అక్యాబ్ దాకా చేరాడు. అన్ని రకాల తిండి తిప్పలూ అతన్నెప్పుడూ బాధించలేదు. తన ఒంటరి తనమే తననీడ, తన వేదాంతం, తన తోడుగా-తనతో ఆ ఎనిమిదేళ్లూ తిరిగింది. ఆ ఒంటరి తనమే ఇప్పుడు గూడా నీడలేని తోడువలె వెన్నాడుతున్నది.

ఒకరోజున అత్తయ్య అతన్ని హఠాత్తుగా ప్రశ్నించింది.

"ఒరే విస్సూ, నీకు హార్మోని పెట్టె బాగు చేయటం వచ్చా?"

"ఎందుకు రాదత్తయ్యా. ఏదైనాసరే-

# ★ అంతా విషాదాంతంకాదు ★

వస్తువు తేసరి బాగుచేసిస్తాను. మిల్టరీ అంటే అంతే అత్తా."

"బాబు బాబు నీకు పుణ్యంవుంటుంది. సరోజ పెట్టె కొద్దిగా బాగుచేసి పెట్టు బాయినా!"

సరోజినితో యిష్టమైనట్లుగా మాట్లాడే అవకాశం దొరకింది. పని పురమాయించి అత్తయ్య పెరటింట్లోకి పోయింది.

"ఏది-చూద్దాం."

"నా గదిలో వుంది. నేను మొయ్యలేను." అని సమాధానం యిచ్చింది సరోజని.

ఆమె ముఖంవంక చూశాడు. ఆ అమ్మాయి నవ్వుతూ వుంది. ఆమె పెదవులు "బావా" అని సంబోధించినట్లుగా వున్నవి.

"నేను మోసుకొస్తాలే పద."

గదిలో పాతకుర్చీల వెలికమూల కింద దుమ్ముగొట్టుకొని, మూగగా పాత నాటకాల్లోని పద్యాలు పాడి పింఛను తీసుకొంటున్నట్లుగా వుంది-ఆ హార్మోనియం. కాని విశ్వానికి దానిమీద ఎక్కడలేని ఆప్యాయత పుట్టుకొచ్చింది. ఇన్నాళ్ళూ దాన్ని అంత అశ్రద్ధగా ఎందుకు కాపాడారో, యిప్పుడింత అవసరంగా ఎందుకు దానిమీద జాలి తలిచారో-అతడాలోచించలేదు.

"ఏం రీడ్సు?"

"తెలీదు బావా—"


తన చెవులను తను, చివరకు తననుతానే నమ్మలేక సరోజిని ముఖాన్ని తిరిగి సాలోచనగా పరికించాడు. రైలు కలలోని చిరునవ్వులో, ముత్యాల పలువరసలో, సిగ్గుతో కందిఎర్రనైన ముఖంతో-ఆ సరోజినే. ఆ సరోజినే. తన...సరోజినా?!

గుండె సముద్రంవలె పరుచుకొన్నది. ఉత్తుంగ తరంగాలెన్నో లేచినవి.

అది పాత హార్మోనియం. నాలు రీడ్సు. ఇంట్లో పోరుబడలేక సెకండ్ హాండ్ మార్కెట్లో మామయ్య కొన్నాడేమో. వాయించి చూశాడు. ఎప్పుడూ, ఎక్కడా వినని శృతి ఏదో వినబడ్డది. ఆ శృతిలో ఒక ప్రబంధకన్య చిరునవ్వు తరంగాలు కలిసిపోయినవి.

"ఓ. బంగారంవంటి పెట్టె. ఇట్టే బాగు చేసేస్తా-సరూ!" అనేశాడు.

సరూ!-బావా-సరూ!! ఒక్క పదంలోనే-బావా అన్న ఒక్క సంబోధనలోనే-తన జగత్తు సంగీతాన్ని విన్నాడు. తన భవిష్యత్తు ప్రేమగీతిక విన్నాడు. తన లోకపు చంద్రకిరణ శైత్యాన్ని అనుభవించాడు. ఇక ఆమె గొంతెత్తి పాడితేనో? ఏ లోకాల మధుర గానం వినిపిస్తుందో? ఏ



వృక్షశాస్త్రోద్యానవనంలో ఒక దృశ్యం — ఉదకమండలం.

—ఫొటో: కె. వి. ఆర్. నాగ్.



వృక్షశాస్త్రోద్యానవనం — ఉదకమండలం.

—ఫొటో: కె వి ఆర్ నాథ్

అమరస్వరాల ఆనందానుభూతుల్ని వెద జల్లుతుందో!

ఆ సాయంత్రమే బెజవాడ పరిగెత్తు కెళ్లాడు మధ్య బస్సు చెడిపోయి ప్రయాణం ఆలస్యమైనప్పుడు డ్రైవరుమీద అమాంతం కోపంకూడా వచ్చింది బెజవాడలో దుకాణాలన్నీ గాలించగా గాలించగా తనకు కావల్సిన పారిస్ రీడ్సు దొరికినై సుతిమెత్తని సుతెలు, యితర పనిముట్లు కూడా సంపాదించాడు షాపువాడు తన అదుర్దా చూసి మొదట చెప్పిన రేటుకన్నా బిల్లులో ఎక్కువ ఖర చేసిన సంగతికూడా అతనికి తట్టలేదు ఆరాత్రి యింటికివచ్చి పెట్రోమాక్సు లైటు వెలిగించి—రీడ్సన్నీ మార్చేశాడు గాలిపోసుకోమని ఎదురుతిరిగిన తిత్తుల్ని బుజ్జగించాడు. నడిరేయికల్లా కొత్త హార్మోనియం మిలిటరీ కవాతును కూడా పాటగా మార్చేసింది

"ఒరేయ్—విస్సూ—వూరంతా లేస్తుం దిరా అదక్కడ పెట్టి పడుకో" అని మామ మందలింపు నెమ్మదిగా వినవచ్చింది

ఆరాత్రి భళ్లున తెల్లవారుతుంది సరూకి మాత్రం తనకు మాదిరిగా ఆత్రంలేదెందు చేత? ఎప్పుడు పాడుతుందో మొదటిపాట ఏమవుతుందో? బహుశ—"తొలనే జేసిన పూజా—" గావచ్చు తనుమాత్రంవూరు కొంటాడా? తనకొచ్చిన సైగల్ పాట లన్నింటినీ పాడక మానుతాడా?

* * *

విస్సు తన కలలకు ఒక రూపం కల్పించు కొన్నాడు కలలేగాదు ఆలోచనలకు సైతం కొత్త రూపంవచ్చింది రూపమేగాదు— విద్యుద్వేగం వచ్చింది ఆ ఆలోచనలకు లయ, రాగము, తాళము సదిరికగా కుదిరి నాయి అట్లా వీధికిపోతే అతనికి నిన్నటి దాకా—తనపాలిట పాత యమకింకరులు కన్పించేవాళ్లు తను గతిలేక వారాల తిండి తింటూండగా పురుగును చూసినట్టు చూసి, తన సరసనే భోజనానికి కూచున్న తమ బిడ్డలకు వేడన్నం, బంగాళాదుంపల కూర వడ్డించి, తనచేత పాచిపోయిన చద్దెన్నం. పాత చింతకాయలపచ్చడి కొద్దిగా తినిపించిన పెద్దలే యీ కింకరులు ఈనాడు తాను కొంచెం పొద్దుగా భారీగా పెరిగి ఎనిమి దేళ్ళ తర్వాత మనిషిగా కనిపించగానే, తన అభివృద్ధికంతా తామే కారణమని డబ్బా వాయించుకునే పెద్దలే యీ కింకరులు ఈ కింకరుల కూచిభార్యలు సరేసరి! ప్రతి

మాటవెనక—బంగాళాదుంపల కూరతిన్న తను బిడ్డ ప్రతి తరగతిలోనూ దండయాత్ర చేస్తుంటమూ, యీ 'తద్దినం' కుర్రాడు దిగులూ విచారంలేకుండా పెద్దవాడైనట్టు కనబడ్డమూ—యీ ఆశ ముందూ కాలకు కనుపుకోత. వాళ్లందరూ తనచేత బలవంతంగా గౌరవం పొందడం, తను వాళ్ళ తల నొప్పి సన్నిధిలో వినయవిధేయతలు నటించడమూ—అక్కడ దిగినప్పటినుంచీ దుర్భరంగావుంది కాని ఆరోజున ఆ కింకరుల వుల్లి వ్యాఖ్యలకన్నింటికీ కులాసా సమాధానాలు చెబుతూ ఆనందంగా కన్పించాడు.

"ఏమోయ్ విశ్వనాథం—మళ్లీ ఎన్నాళ్ళకు కనిపిస్తావో"

"అదేమిటండీ నేనిక్కడే సెటిల్ అయిపోయి మీ అందరు పెద్దలముందూ బదుకుదామనుకుంటుంటేనూ."

"అట్లాగా, భేష్. భేషుగ్గా వుంది."

ఆరోజున మణికి పెద్దవుత్తరం వ్రాశాడు. వాడి దూరదృష్టికి, దివ్యజ్ఞానానికి ఆశ్చర్యం అనుందానందం ప్రకటించాడు. వాడి ఆశీర్వాదాలకు ధన్యవాదాలర్పించాడు.


# కలవరపడు స్త్రీలకు



"కుమారి" (మాత్రలు) ఋతువకండి మీ ఆరోగ్యం క్షీణించును చింతఅవసరం
పెం (సాదా) రు. 3/-
(స్పెషల్) 5/-
(ఎక్స్ట్రా స్పెషల్) 8/
పోస్టేజి ప్యాకింగ్ ప్రత్యేకం

Mrs P. Devee, F.D.S (AP) Calcutta-40.
స్టాకిస్టు: Indo Medical supplies
No. 3 Pauliappan st. Seven wells Madras - 1.



# నారసింహ లేహ్యము




బంగారుతో చేరినది. మేహము విక్లాక, విస్తృత్తువ వగైరా హరించి బలము రక్తవృద్ధి కల్గించును. 20తు. డబ్బీ రు, 3-4-0 పోస్టేజి అ 1-1-0

పి. ఏ. ఏ. అండ్ కో, (ఆయుర్వేద సమాజం)
పెరిదేపి (పోస్టు) — నెల్లూరుజిల్లా.



తీక్షణమైన సంజీవగూడు పండ్లసారి వారి
అగత్యమైన కుటుంబ ఔషధములు

కాస్మస్ — కస్తూరి మాత్రలు...సూ 0-6-0
కర్జక్ — గోరోజన మాత్రలు... 0-8-0
బాలక్స్ — పిల్లలనగుటకు మాత్రలు... 0-6-0

మా మందుల పూర్తి జాబితాకు వ్రాయుడు
యునైటెడ్ కన్సర్న్, బందరు వీధి, మద్రాసు-1. విజయవాడ.


ముహూర్తం అనేమాట, త్వరలో అన్న మాట - చివరిపంక్తుల్లో - తప్పక 'రావాలి సుమా - అన్న విజ్ఞాపన పదిసార్లయినా వ్రాశాడు. వుత్తరం అందిస్తారో లేదోఅన్న భయంతో, తంతి తపాలా శాఖ ముందరి కాళ్ళకు బందాలు వేస్తూ, దాన్ని సర్టిఫికేట్ ఆఫ్ పోస్టింగుకింద అంపించేశాడు. అక్కడి నుంచి నల్లులుకుట్టే థియేటరుకువెళ్ళి, తన మిలిటరీ జీవితంలో నేర్చుకొన్న కొత్త అలవాటు—అమెరికన్ పాతచిత్రాన్నొకదాన్ని చూసి అందులో విలన్నూ. హీరోనూ యిద్దర్నీ మెచ్చుకొన్నాడు. దారిలో యిన్ని పూలుకొని దక్కగా యింటికొచ్చాడు.

విస్సుయిలు చేరేటప్పటికి - అపరిచిత బంధువుల కాలిజోళ్ళు గుమ్మంలోనే కన్పించాయ్. వాకిట్లో వుండగానే సరోజిని గొంతు, తను బాగుచేసిన హార్మోనియం శృతి చక్కగా వినిపిస్తున్నాయ్. అక్కడి సంఘటనలను ఆకళింపు చేసుకోడానికి విశ్వానికి ఒక్క క్షణంకూడా పట్టలేదు. "తన"-సరోజిని పెళ్ళిచూపుల మధ్యవున్నది. పెద్దల మధ్య- వుంగరాల జుట్టుతో, కళ్ళజోడుతో ఎర్రగా బక్కపలచగా వున్న పెళ్ళికొడుకు మనసు రంజింపజేయాలని ఆమె పాటపాడుతోన్నది.

* * *

ఆ వూళ్ళో విశ్వం నిజమైన శ్రేయోభిలాషి ఒక్కడే వున్నాడు-అనంతరామయ్య. ఆయన పంతులు. తన గర్భదరిద్రంలో కూడా పిలిచి విశ్వానికి ఆనాడు వారం యిచ్చాడు. జీవితంమీద రోసిపోయి నప్పుడల్లా- ఆ దిక్కులేని కుర్రవానికి-తన వేదాంతంతో చిరునవ్వు, మనోధైర్యం కల్పించాడు. ఆయనన్నాడు—"తల్లికి పిల్లవాడి ఆస్తి కూతురికి ఏర్పడబోయే నగలు కావాలి. తండ్రికి- పిల్లవాడి వుద్యోగం. అసలుపిల్లకు పిల్లవాడి షోకు, చర్మపు రంగు, అందం కావాల్సివచ్చేను. నిజానికి ఆ ముగ్గురికీ అనుభవంలేదు నాయనా. వాళ్ళు జీవితాన్ని కాచి వడబోయలేదు. నీ సంస్కృతే నీ ఆస్తి. నీ జీవితానుభవమే నీ వుద్యోగం. నీ ఆత్మ సౌందర్యమే నిజమైన అందం. కాని బాహ్యదృష్టికి ఆ పిల్లవాడికన్నా అన్నివిషయాల్లోనూ నువ్వు తక్కువే నేమో."

విశ్వం అశ్రునయనాలతో అనంతరామయ్యగారి మాటలను, ఆయన వుపదేశాన్ని విన్నాడు.

"పెదనాన్నగారూ, నేను రేపే వెళ్తున్నాను. మీ కళ్ళజోడుకు ఫ్రేమొకటి కావాలి. ఇంకా ఎన్నాళ్ళు ఆట్వాయిన్ దారం కట్టుకుంటారు?" ఆయనకని తెచ్చిన కొత్త ఫ్రేమును ఆమర్చి యిచ్చాడు. ఆ మర్నాడే విశ్వం వెళ్ళిపోయాడు ఆ రాత్రి వెంపటిముద్ద నోటిదాకా ఎత్తి భోజనం ముందర అనంతరామయ్యగారు భార్యతో అన్నాడు- "విశ్వం ఓడిపోలేదు. ఇకనుంచి వాడి జీవితమంతా విజయమే."

అనంతరామయ్యగారి మాటలు—అతని మనః ప్రవృత్తిని దృఢతరం చేయటానికి మిక్కిలిగా వుపయోగించినై. ఆ మాటలవెనక వున్న సత్యాన్ని గ్రహించి భవిష్యత్తుకు గట్టిపునాదులు వేసుకున్నాడు. సరోజినిని గురించి ప్రేమగీతాలు రచించలేదు. విరహగీతాలు పాడుకోలేదు. శరత్ దేవదాసువలె సారాసీసా శరణు కోరలేదు మిలటరీనుంచి విడుదల పొందినవాళ్ళకు ప్రభుత్వమిచ్చిన ప్రోత్సాహ ప్రోద్బలాలన్నింటినీ చక్కగా వినియోగించుకొన్నాడు. మిలటరీలో వున్నప్పుడే బియ్యే దాకా చదవాలని చేసుకొన్న నిర్ణయం అమలులోకి తెచ్చాడు. మిలిటరీలో పాసయిన ఇంగ్లీషు సర్టిఫికేటు పరీక్షమూలంగా రెండేళ్ళలోనే డిగ్రీ పుచ్చుకున్నాడు. ఈ లోపల వున్న డబ్బును పీనాసిలాగా వాడాడు. సీజన్లో హైస్కూల్లో మొద్దుపిల్లలకు ట్యూషన్లు చెప్పాడు. ఒక చలికాలం, వర్షాకాలమంతా కాలేజి లేనప్పుడు-సైకిలురిక్షా తొక్కి ఒక రోజులో రెండురోజుల భత్యంచొప్పున సంపాదించాడు. మణి తనను గురించి జాలిపడ్డప్పుడల్లా గట్టిగా మందలించాడు.

అనంతరామయ్యగారొక్కరే అతనికి అడపా దడపా వుత్తరాలు వ్రాసేది. అతను బి. ఇ. డి. చదివి వుపాధ్యాయవృత్తికి సంబంధించిన వృత్తిలోనే వుండాలని సలహా యిచ్చిందికూడా ఆయనే. ఆ సలహాను విశ్వం శిరసావహించాడు. బి. ఇ. డి. ట్రైనింగు అయిపోతుందనగా అనంతరామయ్యగారి వుత్తరం వచ్చింది—"మాశావా ఎర్రగా వున్నాడని సరోజినిని ఆత్మాష్టమికి అంటగట్టారా? తనయిల్లు అత్తగారిల్లు గుల్లచేశాడు. సినిమాలు తీస్తానని చివరకు వళ్ళుకూడా గుల్లచేసుకొని హఠాత్తుగా చచ్చిపోయాడు. అర్నెల్లయింది. మీ మామకు దిగులుతో మంచం శరణ్యమయింది. పక్షవాతం. "జీవితాన్ని" నువ్వుండగా పోయి "మృత్యువును" కౌగలించుకొన్నాడు. మీ అత్త నీ అడ్రసు కావాలని తీసుకెళ్ళింది. బహుశః జాబు వ్రాయిస్తుందేమో. పాపం తిండికికూడా యిబ్బందయేట్లుగా వుంది—తల్లీ కూతుళ్ళకుగూడా."

ఆ తరువాతి సంవత్సరంలోనే విశ్వం స్కూళ్ళ ఇన స్పెక్టరుగా సెలెక్టు అయి,

వాడు. ఉద్యోగంలో చేరినరోజే అనంతరామయ్యగారికి జాబు వ్రాశాడు. కాని ఆవుతరం తిరిగివచ్చింది. దానిమీద తప్పకు ఇంగ్లీషులో "చిరునామాదారు చచ్చిపోయాడు" అని వ్రాసివుంది. విశ్వం-యిక తన బ్రతుకులోని సంతోషదుఃఖాలు తన కొక్కడికే అనుకొన్నాడు.

*   *   *

ఉద్యోగధర్మంలో ఎంతదూరపు జిల్లాకి బదిలీ అయితే అంత సంతోషించే విశ్వానికి-నాలుగేళ్ళలోనే తిరిగి తన జిల్లాకే, తన రేంజికే, 'తన' వూరువున్న రేంజికే హఠాత్తుగా బదలీఅయింది విశ్వం వేదాంతధోరణికి యిదేమంత పెద్ద సంఘటనగా అవుపించలేదు. అనంతరామయ్య గారు లేని ఆ వూరుకు తనెట్లా పోగలనా అని మాత్రం ఒక్కక్షణం విచారించాడు. కానీ గ్రాంట సమయం. ఆ కొద్ది రోజుల్లోనే తాలూకా అంతా ఇన్స్పెక్షనువుంది.

సరిగ్గా-పదేళ్ళకు మళ్ళీ ఆ వూరు గడ్డమీద పాదం మోపాడు విశ్వం. దేశానికి పట్టిన సౌభాగ్యం ఆ వూరికి పట్టినట్లుగా లేదు. పాత గోడలు మరింతగా కూలిపోయి, దిబ్బరి గొట్టుగా కనబడుతున్నై. ఊళ్ళో చాలా యిళ్ళు ఖాళీ చేసిన దయ్యాల కొంపలుగా కనిపించినై. ఆ యిళ్ళల్లో తన మామగారి యిల్లొకటి. ఆ యింటి మీదుగానే చెరువుగట్టునున్న తోటాకుల పాతకాల కొళ్ళాలి.

స్కూల్లో ఒక పంతులమ్మ వుంది. బడి ముందు తోటలో పూల మొక్కలే ఎక్కువగా కన్పిస్తున్నై. గ్రామంలో కల్లా ఆదొక్కటే రమణీయ ప్రదేశంగా గోచరించింది.

ఇనస్పెక్టరు గారు తోటలో వుండగానే పంతులమ్మ బయటికొచ్చి నమస్కారం చేసింది.

"ఎవరు?"

"బావా—! విస్సు బావగారూ"

"సరోజినీ—"

ఆ రాత్రి-ఇన్స్పెక్షను పగలే అయిపోయినా—స్కూల్లో బల్లలు దగ్గిర జేర్చి విశ్వం పడుకొని మకాం వేశాడు ప్యూను గొణుగుతున్నా. తెలతెల వారుతూండగా కలవచ్చింది. అనంతరామయ్యగారు కనబడి అడుగుతున్నాడు—"విశ్వం! నీకు వితంతు వివాహంలో నమ్మకం వుందా?" అని.

విశ్వం-కలలోనే "వుంది" అని స్పష్టంగా జవాబిచ్చాడు. తోటలో పూలన్నీ మంచు నానకు తడిసి వుదయ కిరణాల్లో మెరుస్తున్నై. తనిక్కడికెందుకొచ్చిందీ విశ్వానికి అర్థమయింది. ★


# ఇపుడు నరముల సంకటం లేదు!




మీరు జీవిత యాత్ర కొరకు పనిచేస్తున్నా, గృహ నిర్వహణం చేస్తున్నా, ప్రతి విషయం తారుమారయ్యే సమయాలు మీకు తెలుస్తాయి అటువంటి కష్టాలను అధిగమించడానికి స్థిరమైన మనస్సు కావలెను. భోజనముతోనున్నూ రాత్రిళ్లు నిద్రపోవుటకు ముందున్నూ "ఓవల్ టైన్" తీసుకుంటే, అది నరములను పోషించి, జీవశక్తిని బరువును పెంపొందించును. రుచికరమైన ఈ పానీయం ప్రకృతి సంబంధమైన ఉత్తమ ఆహారములతో తయారుచేయబడి బి, డి విటమినులు చేర్చబడ్డాయి. సులభంగా జీర్ణమవుతుంది. ఇతర పదార్థములు జీర్ణమయేందుకు గూడ తోడ్పడుతుంది. "ఓవల్ టైన్" కోసమే ఏర్పబడ్డంది.

రేడియో సిలోన్ మీద ఓవల్ టైన్ అమెచూర్ కాలక్షేపం వినండి. (హిందీ - 41.12 మీటర్లు) శనివారములు రాత్రి 8 నుంచి 8-30 గం.లు (ఇంగ్లీషు - 9520 కిలోసైకిల్సు-31 మీటర్లు) ఆదివారములు రా. 8 నుంచి 8 30 గం లు.

ప్రతి డబ్బాలో ఆరోగ్యం వున్నది

# ఓవల్ టైన్

డిస్ట్రిబ్యూటర్లు:
గ్రాహమ్స్ ట్రేడింగ్ కంపెనీ (ఇండియా)
ప్రైవేట్ లిమిటెడ్



IV.426